

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



మంగళవారం 14 జనవరి 2025 | 5 పేజీలు



కామారెడ్డి జిల్లా, ప్రజలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

అపెక్స్ హాస్పిటల్

మల్టీ స్పెషాలిటీ, ఎమర్జెన్సీ, ట్రామా & క్రిటికల్ కేర్

న్యూరో, యూరాలజీ, చెవి, ముక్కు, గొంతులో ట్రాన్సిల్స్ వంటి సమస్యల కొరకు సంప్రదించండి

ఆర్. & బి. గెస్ట్ హౌజ్ ఎదురుగా, హైదరాబాద్ రోడ్, కామారెడ్డి.

సెల్: 8465901013, 8465901014


# సంక్రాంతి వచ్చిందే తుమ్మెద.. సరదాలు తెచ్చిందే తుమ్మెద...



"సంక్రాంతి వచ్చిందే తుమ్మెద.. సరదాలు తెచ్చిందే తుమ్మెద.. కొత్త ధాన్యాలతో కోడి పందేలతో ఊరే ఉప్పొంగుతంటే." ఈ పాట అందరూ వినే ఉంటారు. సంక్రాంతి పండగ మొత్తాన్ని తెలియజేసే అద్భుతమైన పాట ఇది. మనకు చాలా పండగలు ఉన్నప్పటికీ.. వాటిలో 'సంక్రాం తి' మాత్రం చాలా ప్రత్యేకం. ఏడాదిలో వచ్చే తెలుగుదనపు తొలి పండుగ. అందుకే సంక్రాం తిని గానం చేయని కవి లేడు తెలుగు నాట అని పెద్దలు అంటారు. అన్ని పండుగలలో కెల్లా ఇది పెద్ద పండగ.

(వివరాలు లోపలి పేజిల్లో)


కామారెడ్డి జిల్లా, ప్రజలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

దేవి హాస్పిటల్

DH Dedicated Health care

డా॥ రవితేజ అర్కల M.B.B.S, M.D.

General Physician & Diabetologist

ఆర్.కె. లాడ్జ్ రోడ్, కామారెడ్డి.

సెల్: 9697969766, 08468-220220

కామారెడ్డి జిల్లా, ప్రజలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

మాతృశ్రీ హాస్పిటల్

ప్రసూతి & సర్జికల్

డా॥ శ్రావణిక రెడ్డి MBBS, DGO. (OSM) FIRM

(Fellowship in Infertility & Reproductive Medicine)

గంజ్ గేట్ ఎదురుగా, రామారెడ్డి రోడ్, కామారెడ్డి.

సెల్: 9493636474, 08468-223399

శ్రీ వినాయక స్కిన్ క్లినిక్

SREE VINAYAKA SKIN CLINIC

కామారెడ్డి జిల్లా, ప్రజలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీ వినాయక స్కిన్ క్లినిక్

శ్రీ సాందీపని కాలేజ్ ప్రక్కన, కామారెడ్డి

డా॥ శ్రీనివాస్ బాబు M.D. (Skin & VD)

Consultant Dermatologist, Cosmotologist, Vinorologist.

అన్ని రకముల స్కిన్ సమస్యలకు సంప్రదించగలరు

శ్రీ కామధేను సూపర్ మార్కెట్

SRI KAMADHENU SUPER MARKET

కామారెడ్డి జిల్లా, ప్రజలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీ కామదేను సూపర్ మార్కెట్

కొత్త బస్టాండ్ దగ్గర, కామారెడ్డి.

ప్రొ॥ రామచంద్రం

సెల్: 7780509741, 9248015665

మకర సంక్రాంతి శుభాకాంక్షలు

అధికారులకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు ప్రజలకు మరియు కార్పొరేటర్లకు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలతో..

ఇట్లు రవి ప్రకాష్

కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మాక్లూర్

కామారెడ్డి జిల్లా, ప్రజలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీ మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

24 గంటల అత్యవసర వైద్య సేవలు అందించబడును.

భూపుత్రమ్మ కళ్యాణ మండపం దగ్గర, గోదాం రోడ్, కామారెడ్డి.

సెల్: 96666 52825, 92999 91893, 79895070691

VASANTHA NILAYAM SINCE 1997

SHREE KALKI PRINTERS & MEMENTOS

కామారెడ్డి జిల్లా, ప్రజలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీ కల్కి ప్రింటర్స్ & మెమెంటోస్

ప్రియా డీలక్స్ రోడ్, కామారెడ్డి.

ప్రొ॥ శ్రీధర్

సెల్: 9000 461 561, 9848 111 561

మకర సంక్రాంతి శుభాకాంక్షలు

అధికారులకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు ప్రజలకు మరియు కార్పొరేటర్లకు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

ఇంటికొచ్చే పాడిపంటలు ..కమ్మనైన పిండి వంటలు చలికాచే భోగి మంటలు సంతోషంగా కొత్త జంటలు ఏటేటా సంక్రాంతి..ఇంటింటా కొత్త కాంతి

శుభాకాంక్షలతో..

రాయ్‌సింగ్

2వ డివిజన్ కార్పొరేటర్ నిజామాబాద్

కామారెడ్డి జిల్లా, ప్రజలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీ జలరామ్ హోటల్

సిరిసిల్లా రోడ్, కామారెడ్డి.

ప్రొ॥ యం. సంజయ్ జలరామ్

సెల్: 9989272869

శ్రీ జలరామ్ హోటల్

SRI JALARAM HOTEL

రాజంపేట్ మండల ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

సంక్రాంతి శుభాకాంక్షలు

ఎర్ర ప్రణీత్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్

రాజంపేట్ మండలం

కామారెడ్డి జిల్లా, ప్రజలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

వేద గ్యాస్ట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

అన్ని రకముల గ్యాస్ట్రో సమస్యలకు సంప్రదించగలరు

ధర్మశాల వెనుక, జనని హాస్పిటల్ ప్రక్కన, గోదాం రోడ్, కామారెడ్డి.

సెల్: 8000 600 330

కామారెడ్డి జిల్లా, ప్రజలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీ మెడికేర్ హాస్పిటల్

ఇప్పుడు మన కామారెడ్డిలో గుండె సంబంధిత జబ్బులకు కార్డియాలజి సేవలు ప్రతిరోజు అందుబాటులో కలవు

ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందుబాటులో కలవు

ఆర్. & బి. గెస్ట్ హౌజ్, యన్.హెచ్-7 రోడ్, కామారెడ్డి.

సెల్: 99123 36521

కామారెడ్డి జిల్లా, ప్రజలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

విక్రమ్ లేజర్ కంటి ఆసుపత్రి

డా॥ విక్రమ్ రెడ్డి M.S. (Orth.)

ఎక్స్ కన్సల్టెంట్ మెడివిసన్, హైదరాబాద్. Regd. No. 58344

గంజ్ గేట్ ఎదురుగా, రామారెడ్డి రోడ్, కామారెడ్డి.

సెల్: 9493636474, 08468-223399

# సంక్రాంతి వచ్చిందే తుమ్మెద..

# సరదాలు తెచ్చిందే తుమ్మెద...



- జిల్లాలో మొదలైన పండగ వాతావరణం
- అన్ని పండగలలో కెల్లా పెద్ద పండగ సంక్రాంతి
- ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులతో...
- పిండి వంటల ఘుమఘుమలతో....
- పిల్లల పతంగుల కొలహాలంతో.....
- సందడి మొదలైన సంక్రాంతి

**సూర్య, కామారెడ్డి బ్యూరో -**

“సంక్రాంతి వచ్చిందే తుమ్మెద.. సరదాలు తెచ్చిందే తుమ్మెద.. కొత్త ధాన్యాలతో కోడి పందేలతో ఊరే ఉప్పొంగుతతంటే.” ఈ పాట అందరూ వినే ఉంటారు. సంక్రాంతి పండగ మొత్తాన్ని తెలియజేసే అద్భుతమైన పాట ఇది. మనకు చాలా పండగలు ఉన్నప్పటికీ.. వాటిలో ‘సంక్రాంతి’ మాత్రం చాలా ప్రత్యేకం. ఏడాదిలో వచ్చే తెలుగుదనపు తొలి పండుగ. అందుకే సంక్రాంతిని గానం చేయని కవి లేడు తెలుగు నాట అని పెద్దలు అంటారు. అన్ని పండుగలలో కెల్లా ఇది



పెద్ద పండగ. భోగి, సంక్రాంతి, కనుమ పేరుతో మూడు రోజుల పాటు ఈ పండగను జరుపుకుంటారు. చదువు, ఉద్యోగాల రిత్యా ఎక్కడెక్కడో స్థిరపడినప్పటికీ సంక్రాంతి పండగకు మాత్రం అందరూ సొంతూళ్లకు పయనమవుతారు. ఏ పండగకు వెళ్లినా వెళ్లకపోయినా సంక్రాంతికి మాత్రం సొంత ఊరిలోనే జరుపుకోవాలని చాలా మంది భావిస్తుంటారు. అందరూ ఇంత ప్రాముఖ్యతను ఇచ్చే సంక్రాంతి పండగను పూర్వం తెలుగు రాష్ట్రాల్లో ఎలా జరుపుకునేవారో ఒకసారి చూద్దామా.. మన భారతదేశం వ్యవసాయాధారిత దేశమన్న సంగతి మనకు తెలిసిందే. ఈ సంక్రాంతి పండగకి కూడా వ్యవసాయంతో సంబంధం ఉంది. జనవరి రెండో వారంలో రైతులు పండించిన పంట చేతికి వస్తుంది. ఆ సమయంలో జరుపుకునేదే ఈ సంక్రాంతి పండగ. అంతేకాదు.. ఈ పండగకి సూర్యుడితో కూడా సంబంధం ఉంది. సూర్యుడు ఒకరాశి నుంచి మరొక రాశి లోకి ప్రవేశించడాన్ని సంక్రాంతి అని అంటారు . తెలుగు రాష్ట్రాలలోనే కాక దక్షిణ భారతదేశంలో సంక్రాంతి నాలుగు రోజుల పండగ . మొదటి రోజు భోగి , రెండవ రోజు సంక్రాంతి , మూడవ రోజు కనుమ , నాలుగవ రోజు ముక్కనుమ గా జరుపుకుంటారు. నిజానికి ఉభయ తెలుగు రాష్ట్రాలలో ధనుస్సంక్రమణం నుంచే ప్రారంభమవుతుంది ఈ పండగ . ఇప్పుడంటే.. అన్ని అపార్ట్ మెంట్ సంస్కృతులు వచ్చి.. ఎవరూ ముగ్గులు అనేవి వేయడం లేదు. కానీ.. ఒక్కప్పుడు మాత్రం నెల మొత్తం ఇంటి ముందు పెద్ద పెద్ద ముగ్గులు వేసి రంగులు అద్దేవారు. ఇప్పటికీ పల్లెల్లో మహిళలు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. సాయంత్రం ఇంట్లో వున్న చిన్న పిల్లలకు భోగిపళ్లు పోస్తారు. ముద్దముద్దుగా వుండే చిన్న పిల్లలకు దృష్టి దోషాలు తొలగి పోవాలని రేగిపండ్లు, చెరుకు ముక్కలు, తీపి పదార్ధాలతో తలపైనుంచి పొయ్యడమే భోగి పళ్లు పొయ్యడం . భోగితో మొదలుపెట్టి మూడురోజులు బొమ్మల కొలువు పెడతారు . సంక్రాంతి నాడు కొత్త బెల్లంతో చేసిన పరమాణ్ణం నైవేద్యంచేసి కొత్తబట్టలు, పసుపు కుంకుమ, చెరుకు, సంక్రాంతి పురుషునికి ధారపోయడం చేస్తారు. ముత్తైదువలు పసుపు కుంకుమ ఒకరికొకరం యిచ్చుకుంటారు. పిల్లలు గాలిపటాలు పోటీ పడి యెగురవేస్తారు . కొన్ని ప్రాంతాలలో సంక్రాంతి నాడు మరణించిన వారికి శ్రాద్ధకర్మలు నిర్వహిస్తారు . దీనిని ‘ పెద్దలను పిలవడం ‘ అని వ్యవహరిస్తారు. ఇక కనుమ రోజు యేడాది పొడవున మనకు పాలిచ్చి , రైతులకు సహాయంగా నిలిచిన పశువులకు అలంకరించి పూజలు చేస్తారు.

**సంక్రాంతి తెలంగాణ స్పెషల్ సకినాలు..**

బియ్యం పిండితో సకినాలు చేయడం తెలంగాణ ప్రాంతంలో ప్రత్యేకత. ముందు రోజు రాత్రి బియ్యం కడిగి నానబె డతారు. ఉదయం నీళ్లు లేకుండా వార్చి ఆ బియ్యాన్ని రోట్లో వేసి దంచుతారు. ఈ పిండిలో నువ్వులు, వాము, ఉప్పు నీళ్లు కలుపుతారు. కొద్దిగా పిండిముద్దను చేతిలో తీసుకుని కాటన్ క్లాత్పై గుండ్రంగా మూడు, నాలుగు చుట్లు చుడుతారు. అలాగే మొదటి సకినాన్ని ముత్తైదువతో చుట్టించి మధ్యలో గౌరమ్మను పిండితో చేసి పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. తర్వాత ఇరుగుపొరుగు మహిళలు అందరూ కలిసి సకినాలు చుడుతారు. సకినాలు చేసుకునే తీరు మహిళల్లో ఐక్యతకు చిహ్నంగా కన్పిస్తుంది. సకినాలు ఒక తెలంగాణలో తప్ప మరెక్కడా కన్పించని ప్రత్యేక వంటకం. చలిలో వణికిపోతున్నప్పుడు సకినాలు తినడం వేడిని పుట్టించే విధంగా ఉంటుంది.

**లోగిళ్లలో రంగవల్లులు..**

సంక్రాంతికి నెల రోజుల ముందు నుంచి చంద్రుడి నెలవంకను చూసి ముగ్గు వేయడం ప్రారంభిస్తారు. అప్పటి నుంచి ప్రతిరోజు ముగ్గులు వేస్తారు. ముగ్గులు కూడా కేవలం బియ్యం పిండితోనే వేస్తారు. గీతల ముగ్గులకు ప్రాధాన్యముంటుంది. భోగిరోజు బోగి కుండల ముగ్గులు, పాల కుండల ముగ్గులు, సంక్రాంతి రోజు రథం ఇంటిలోపలికి వచ్చినట్లు వేసే ముగ్గులు, కనుము రోజు రథం బయటికి వెళ్తున్నట్లు వేసే ముగ్గులు పర్వదినాన వాకిళ్లన్ని రంగులమయమవుతారు.

**గొబ్బెమ్మలు..**

ఆవుపేడతో గోపురం ఆకారంలో చేసి వాటి మధ్యలో పిండికూర, గరిక కొమ్మలు చెక్కి చుట్టూ పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముగ్గుల మధ్య, గడపకు రెండు వైపులా పెట్టి చుట్టూ రేగు పండ్లు, నవధాన్యాలు, బంతిపూలు పోస్తారు.































# పోచారం చేసిన అభివృద్ధే ఆయనను మళ్ళీ గెలిపించింది

## - చరిత్రను తిరగారాసిన ఘనత పోచారం శ్రీనివాస్ రెడ్డి దే...
## - పోచారం శ్రీనివాస్ రెడ్డి మొట్టమొదట కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయ ప్రస్థానం మొదలయ్యింది.
## - విలేకరుల సమావేశంలో దుద్దాల అంజిరెడ్డి

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడే మాజీ మంత్రి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని ప్రజలు తిరిగి పదవి కట్టబెట్టారని, దీంతో చరిత్రను తిరగరాసిన ఘనత పోచారం శ్రీనివాస్ రెడ్డికే దక్కిందని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అంజిరెడ్డి పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవిత బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పై చేసిన వ్యాఖ్యల ను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించిన వాస్తవం అయినప్పటికీ దాని వెనక ఎమ్మెల్యే పోచారం కృషి ఎంతో ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం ఆయన కుటుంబాన్ని కూడా లెక్క చేయకుండా పని చేసారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ పోరాటం చేస్తే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే గా అదే విధంగా తమ నాయకుడు ప్రజల శ్రేయస్సు కోసం కెసిఆర్ వెంట పడి నిధులు తెచ్చి రూ 10 వేల కోట్ల తో బాన్సువాడ ను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. సిద్ధపూర్, జాకోరా, చందూర్ రిజర్వాయర్లు మంజూరు చేసింది కెసిఆర్ అయినప్పటికీ ఇక్కడి ప్రాంత రైతుల సమస్యలపై దృష్టి సారించింది పోచారమే అన్న విషయం మర్చి పోవద్దని ఎమ్మెల్సీ కవితకు సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రు ల నిర్మాణ లు సైతం పోచారం కృషి వల్లే నని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత నియోజకవర్గం కు కేటాయించని నిధులు కేవలం బాన్సువాడలో ఎలా కేటాయించారని ఇందులో మాజీ మంత్రి,మాజీ స్పీకర్ పోచారం ఎనలేని పాటు పడ్డారని వివరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తప్పిదాలతో నే తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాలేక పోయిందనే విషయం గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్సీ కి హితవు పలికారు. ఏ ఒక్క ఎమ్మెల్యే కు సరైన ప్రాధ్యాన ఇవ్వక పోవడం వారి వారి ప్రాంతాల్లో నిధులు కేటాయించక పోవడమే అందుకు నిదర్శనమని అంజిరెడ్డి వెల్లడించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీనియర్ నాయకులు పోచారం శ్రీనివాసరెడ్డి సేవలను గుర్తించి ఆయన సలహాలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అవసరమని స్వయంగా పార్టీ లోకి ఎన్నో సార్లు ఆహ్వానించారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడం సిద్దాపూర్, చందూర్, జాకోరా రిజర్వయర్ పనులు నిలిచి పోయాయని దీంతో రైతుల సమస్యలు అలాగే ఉండి పోవడంతో పాటు నియోజకవర్గ పరిధిలోని అనేక మంది నిరు పేదల ఇండ్ల బిల్లులు నిలిచి పోయాయని, అనేక మంది కాంట్రాక్టర్లు అప్పుల పాలయ్యారని, రోడ్ల నిధులు, ఆస్పత్రుల నిధులు నిలిచి పోవడంతో రైతులు, ప్రజల శ్రేయస్సు కోసం పార్టీ మారారని అంజిరెడ్డి వివరించారు. ప్రజా క్షేత్రంలో ఒడిన వారు చరిత్రలోనే నిలబడలేరని తమ నాయకుడు ప్రజా క్షేత్రం లో గెలిచి వారి శ్రేయస్సు కోసమే పార్టీ మరిన విషయం గుర్తు తెచ్చుకోవని ఎమ్మెల్సీకి హితవు పలికారు. పోచారం శ్రీనివాసరెడ్డి మొట్టమొదట కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయ ప్రస్థానం మొదలయ్యిందని తర్వాత తెలుగుదేశం పార్టీలో పని చేసి తెలంగాణా జరుగుతున్న అన్యాయాన్ని సహించ లేక తన ఎమ్మెల్యే పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమ పార్టీలో చేరారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం బాన్సువాడకు ప్రత్యేక నిధులు కేటాయిస్తారని ఆయన వివరించారు. ఈ సమావేశంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, కృష్ణా రెడ్డి, నార్ల సురేష్, ఖాలీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## వరుస దొంగతనాలతో హల్చల్...
## భద్రత వైఫల్యమా... నిఘా లోపమా..

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**



ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న వరుస దొంగతనాలతో హల్ చల్ మొదలైంది. పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ దొంగతనాలు జరగడం గమనార్హం. పట్టణంలోని మెయిన్ రోడ్డు లో గల షాపులలో గుర్తుతలియని దొంగలు చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ గా మారుతున్నారు. ఆదివారం అర్ధరాత్రి పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన సిద్ధలగుట్ట పై శివాలయం, అయ్యప్ప స్వామి గుడిలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. గర్భ గుడిలోని హుండీలను పగలగొట్టి సుమారు 15 వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. సిద్దుల గుట్టపై జరిగిన దొంగతనం ఆర్మూర్ ప్రాంతంలో సంచలనంగా మారింది. నిత్యం భక్తులతో రద్దీగా ఉండే ఆలయంలో చోరీ జరగడం చర్చనీయాశంగా మారింది. రెండు రోజుల క్రితం హత్య కేసు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం చైన్ స్నాక్నను, వైన్ షాప్ లో చోరీ చేసిన నిందితులను అరెస్టు చేశారు. కాగా పుణ్య క్షేత్రమైన సిద్దుల గుట్టపై చోరీ జరగడం పలు అనుమానాలకు తావిస్తుంది. పోలీసులు ఒకవైపు చోరీ చేసిన నిందితులను అదుపులోకి తీసుకుంటున్నప్పటికీ, మరోవైపు దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో పోలీసులకు వరుస దొంగ తనాలు తలనొప్పిగా



మారాయి. ఆర్మూర్ పట్టణంలో అధిక శాతం సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. మరోవైపు రాత్రి వేళల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిసు_్తన్నప్పటికీ పోలీసుల కళ్ళు కప్పి దొంగత నాలు జరగడం పరిపాటుగా మారాయి. ఏది ఏమైనప్పటికీ వరుసగా జరుగుతున్న దొంగతనాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఆలయ అభివృద్ధికి ఐఐటి పూర్వ విద్యార్థిని విరాళం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన సీని యర్ న్యాయవాది గజ్జె బిక్షపతి- శ్రీవాణి దంపతుల మొదటి కుమారై ఐఐటి పాట్నా పూర్వ విద్యార్థిని, సాంసంగ్ రీసెర్చ్ యువ ఇంజనీర్ గజ్జె శ్రీలేఖ సోమవారం మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశిగా పిలవ బడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయంలో అన్నదానానికి 18 వేల రూపాయల విరాళాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి పద్మ శ్రీధర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తమవంతుగా ఆర్థిక సహాయం అందజేసిన గజ్జె బిక్షపతి కుటుం బ సభ్యులను శాలువాతో సన్మానించి స్వామివారి మెమెంటోను బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి కుటుంబ సభ్యులు భార్గవి, వెంకట సాయి, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోర్‌ను ప్రారంభించిన కామారెడ్డి మున్సిపల్ చైర్మన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోని 36వ వార్డులో నీటి సమస్య ఉందని కౌన్సిలర్, చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో బోర్ వేయించడం జరిగింది. నీటి సమస్యను తీర్చి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి నూతన బోర్ ను ప్రారంభిం చడం జరిగింది. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ., చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టు పక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని,వార్డు కౌన్సిలర్, పంపరి లతా శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వడ్డెర వృత్తిదారులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

**సూర్య బిక్కనూర్**



వడ్డెర వృత్తిదారులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, మండల వడ్డెర వృత్తిదారుల సంఘ అధ్యక్షుడు కొమ్మరాజుల శ్రీనివాస్ కోరారు. స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్డెర వృత్తి ఎంతో పవిత్రమైందని, వడ్డెర కులస్తులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, జిల్లాలో రిజిస్ట్రేషన్ అయినా సొసైటీలకు రుణాలు ఇవ్వాలని, వడ్డెర వృత్తిదారులకు ఐదు వేల కోట్లు కేటాయించాలని, ఇందిరమ్మ ఇళ్లలో వడ్డెర కులస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని,50 సంవత్సరాలు నిండిన ప్రతి వడ్డెర సంఘ సభ్యులకు పెన్షన్ అందించాలని,ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి నురరాజు,జిల్లా సంఘ అధ్యక్షుడు మహిపాల్, సభ్యులు స్వామి,ప్రభాకర్, ఐలయ్య,ఆనంద్,కళ్యాణ్, రంజిత్,మధు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 పదవ తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 27 సంవత్సరాల తర్వాత ఒక్క చోటికి చేరి తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నరేందర్,రాజారాం, కృష్ణమూర్తి, స్వామి,ఆనంద్ రావు,లింగారెడ్డి,చంద్రమౌళి, లింగం, వెంకట్ రాములు, రాజా గౌడ్ లను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థులు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా తమ యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

**సూర్య నిజామాబాద్ రూరల్**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి కి చెందిన 1988-1989 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిజామాబాద్ నగరంలోని సందీప్ గార్డెన్స్ లో అంగరంగ వైభవంతో కన్నుల విందుగా జరిగింది. పాఠశాల కాలం నాటి మధుర జ్ఞాపకాలను స్మరించుకుంటూ, ఆట పాటలతో గురువులు, విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు ఉదయం నుండి సాయంత్రం వరకు సరదాగా గడిపారు. గురువులకు సన్మానంచేసీ జ్ఞాపికలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆ విద్యా సంవత్సరం లో గురువులు అయన కడియాల సాయిబాబా , వినాయక్ , చెంచు రామయ్య , గడ్డం సుధాకర్ రెడ్డి , బాబూరావు , నర్ర రామారావు , గడ్డం దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఆ విద్యా సంవత్సరం నాటి విద్యార్థులు రామకృష్ణ రావు, నారాయణ, శ్రీనివాస్ రావు, వాసు, సుధాకర్, వెంకటేష్, నవీన్, ధర్మారావు, లక్ష్మిపతి, సత్యనారాయణ, రాజేశ్వర్, రామకృష్ణ గౌడ్, శిరీష, శ్రీలక్ష్మి, వనిత, జలజ, మమత, ఉదయలక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం డికోని వ్యక్తి దుర్మరణం

**సూర్య బాల్కొండ**

జాతీయ రహదారీ 44 పై నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాధం జరిగింది. ఈ ప్రమాధంలో గుర్తు తెలియని వాహనం బైక్ ను డికోట్టింది. బైక్ పై నుంచి పడిన వ్యక్తిని వాహనం 10 మీటర్లు లాక్కుపోవడంతో అతడు రెండు ముక్కలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన బాల్కొండ మండలం చిట్టాపూర్ లో సోమవారం మద్యహ్నాం జరిగింది.బత్తుల శ్రీనివాస్ ఏజ్ 42 సంవత్సరాలు నిర్మల్ జిల్లా సోన్ మండలం బొప్పారం గ్రామ నికి చెందినవారు.మృతుడికి కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యప్తు చేస్తున్నారు.

# ఆకాష్ కంపెనీలో శాశ్వత భాగస్వామ్యం.. ఆశావాహులకు చక్కటి అవకాశం...

## - సీఎండి సంజయ్ భరత్ రెడ్డి.



**సూర్య ఆర్మూర్ ప్రతినిధి.**

దేవునిపై ఆధార పడుతూ కష్టాన్ని నమ్ముకుని జీవితంలో స్థిరపడాలనుకునే వారికి సువర్ణ అవకాశం కల్పిస్తున్నట్లు ఆకాష్ ఎంటర్ప్రైజెస్ అండ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సీఎండి సంజయ్ భరత్ రెడ్డి తెలిపారు."సూర్య" ప్రతినిధితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. మా కంపెనీలో శాశ్వత కాల భాగస్వాములను చేర్చుకుంటున్నట్లు చెప్పారు. కంపెనీలో ఎలాంటి పెట్టుబడులు లేకుండా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్, షేర్ హోల్డర్స్ గా నియమిస్తామన్నారు. పట్టుదలతో కష్టపడే మనస్తత్వం మంచి లక్షణాలు కలిగి ఉన్నవారికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. కంపెనీలో చేర దలచే వారు వ్యక్తిగత పనులను సైతం చేసుకుంటూ ఆకాష్ కంపెనీలో పార్ట్ టైం జాబ్ చేసుకోవచ్చున్నారు. ఆకాష్ ఎంటర్ప్రైజెస్ కంపెనీ ద్వారా సుమారు 25 గ్రూప్స్ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలతో పాటు శాశ్వత భాగస్వామ్యం కల్పిస్తామని అన్నారు. ఆకాష్ కంపెనీలో ఎంటర్ప్రైజెస్, పౌల్ట్రీ ఫార్మ్స్, కన్స్ట్రక్షన్స్, హోటల్స్, హాస్పిటల్స్, రిసార్ట్స్, హోమ్ నీడ్స్, మోటార్ ఫీల్డ్, అగ్రికల్చరల్ తదితర గ్రూప్స్ ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్రంలోని అదిలాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాలతో పాటు ఆర్మూర్ డివిజన్ పరిధిలో కంపెనీకి సంబంధించిన హెడ్ ఆఫీస్ లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తాము ఇచ్చిన టార్గెట్ పూర్తి చేసుకుంటే చాలు వారిని ఉన్నత స్థానాలకు చేర్చుతామని వివరించారు. ప్రతినెల గౌరవ వేతనంతో పాటు ప్రతి సంవత్సరం కంపెనీ ద్వారా వచ్చే లాభాల్లో వాటా పంచిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఆకాష్ కంపెనీలో భాగస్వామ్యులుగా చేరిన వారికి ప్రత్యేకంగా సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీని ద్వారా ఆర్థిక వనరులను సమకూరుస్తామని వివరించారు. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనాధాశ్రమం, మల్టీ స్పెషల్ హాస్పిటల్, కో-ఆపరేటివ్ బ్యాంకింగ్ వ్యవస్థను పునరుద్ధరిస్తామన్నారు. కంపెనీ సభ్యులను కుటుంబ సభ్యులుగా పరిగణించి వారి మంచి చెడులతో పాటు అన్ని విషయాలలో సరియైన సమచితమైన న్యాయం జరిగిస్తామని వివరించారు. కంపెనీలో చేరదలుచుకున్నవారు నన్ను గాని నిజామాబాద్ జిల్లా ప్రతినిధులను గాని కలిసి తమ వివంములు అందజేయాలని సూచించారు. పూర్తి వివరాలను తెలుసుకోవానే వారు ఈ ఫోన్ 799222058,7013888542 నెంబర్లకు సంప్రదించవచ్చున్నారు.

# కార్మికుల వేతనాలను వెంటనే మంజూరు చేయాలి

## - ఏటియసి డిమాండ్

**సూర్య కామారెడ్డి**

కార్మికుల వేతనాలు గత ఆరు నెలల నుండి ఇవ్వడం లేదని దీనిపైన ఉందా అన్నకు సిద్ధమవుతున్నామని వేతనాలను వెంటనే మంజూరు చేయాలని ఏ టి యు సి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాము.గత ప్రభుత్వం నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు కామారెడ్డి దోమకొండ ఎల్లారెడ్డి బాన్సువాడ మద్నూరు పిట్లం జుక్కల్ బిచ్కుంద గాంధారి జిల్లాలో పనిచేస్తున్న కార్మికులు శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు కనీస వేతనాలు ఆరు నెలలుగా కాంట్రాక్టర్లకు కనీస వేతనాలు ఇవ్వలేక కాంట్రాక్టర్లు నాలుగు నెలలుగా కార్మికులకు వేతనాలు ఇవ్వలేక పోవడం జరిగింది ఒక కామారెడ్డి జిల్లా పరిధిలోనే నెల నెల వేతనం ఇవ్వడం జరుగుతుంది ఇప్పటికైనా సంబంధించిన శాఖ మంత్రులు జిల్లా కలెక్టర్ గారు వైద్య విధాన పరిషత్ అధికారులు స్పందించి కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లిస్తేనే కార్మికులకు వేతన ఇస్తామని వారు అంటున్నారు మేము అగ్రిమెంట్ ప్రకారం మూడు నెలల వేతనం ఇవ్వడం జరిగిందని వారు అంటున్నారు. పనిచేస్తున్న కార్మికులు పండగ పూట కూడా పండగ జరుపుకోవాలని పరిస్థితి నెలకొందని వారు అంటున్నారు. అదేవిధంగా కిరాయిలు పెరిగిన ధరల నిత్యావసర వస్తువులు స్కూల్ ఫీజులు కట్టలేక అప్పులపలై అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ప్రభుత్వాలు మారిన కార్మికుల సమస్యలు యధావిధిగాని ఉన్నాయని ఏఐటీయూసీ అనుబంధ సంఘం మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆరోపిస్తుంది అట్లాగే కరోనా సైతం ప్రాణాన్ని లెక్కచేయకుండా పనిచేసిన కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించటం లేదని వారన్నారు. పేద ప్రజలకు నిత్యం సేవలందిస్తున్న కార్మికులపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అదేవిధంగా ఆసుపత్రికచ్చే పేషెంట్లు 90% నిరుపేదలని వారిని కన్న తండ్రిలా కన్న తండ్రిగా అన్నదమ్ముడు అక్క చెల్లెలుగా చూస్తున్నారని అయినా అన్ని రకాల కామారెడ్డి ఎల్లారెడ్డి బాన్సువాడ డివిజన్ ఆసుపత్రిలో అనేక రకాల రోగులు రావడం వలన కార్మికులు పని భారం పెరిగి ఆర్థికంగా చిదిగిపోతున్నారని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పండగ పూట కూడా ఉపాసముండే విధంగా వేతనలు ఇవ్వకుండా చేసిన చరిత్ర రాష్ట్ర ప్రభుత్వం అని వారన్నారు. ఈనెల 18న కామారెడ్డి జిల్లా కార్యాలయం ముందు కార్మికుల ధర్నా ఉంటుందని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్ దశరథ్ మరియు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రేణుక జిల్లా కోశాధికారి ఎండి రఫీక్. అన్నారు ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొని ధర్నా విజయవంతం చేయాలని వారన్నారు.

# వైభవంగా గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్‌లో ఉన్న శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఆలయంలో గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు శరత్ చంద్ర, వెంకటకృష్ణచార్యుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చినా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు

# యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**సూర్య బిక్కనూర్**



యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని మండలంలోని లక్ష్మీ దేవునిపల్లి జై కిసాన్ యూత్ క్లబ్ సభ్యులు సూచించారు. గ్రామంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు సోమవారం బహుమతులు ప్రధానం చేశారు. వాలీబాల్ పోటీలలో మొదటి బహుమతి ఏనుగు సృజన్ రెడ్డి టీం గెలుపొందగా, ద్వితీయ బహుమతి జిల్లాల లింగారెడ్డి టీం సాధించింది. వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ యూత్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు

# రోడ్డుపై చేరిన పంట కాలువ నీరు

## - అవస్థలు పడుతున్న కాలనీవాసులు

**సూర్య బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో పంట కాలువ నీరు రోడ్డుపై చేరి కాలనీవాసులు మరియు గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడం వల్ల కాలువల ద్వారా వెళ్లవలసిన నీరు రోడ్డుపై చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాల్సిందిగా కాలనీవాసులు కోరుతున్నారు. గత కొన్ని రోజులుగా నీరు రోడ్డుపై చేరుతున్న ఏ ఒక్క అధికారులు స్పందించకపోవడంతో మురుగు నీరు ఇంట్లోకి చేరి అనారోగ్యం బారిన పడడముతో ఆసుపత్రి పాలవుతున్నామని వారు తెలియజేశారు.

# మద్యం తాగించి మహిళ నగలు లాక్కొని పరారీ

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం నుంచి మంగళూరుకు నడిచి వెళుతున్న మహిళను, మరో వ్యక్తిని బైక్ పై దింపుతానని ఎక్కించుకుని మార్గమధ్యలో మద్యం తాగించి నగలను దోచుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. నిజాంసాగర్ ఎస్ఐ శివ కుమార్ కథనం ప్రకారం., నిజాంసాగర్ మండలానికి చెందిన గైని లచ్చవ్వ, గైని విఠల్ లు పిట్లంలో పని నిమిత్తం ఈ నెల 12 న వెళ్లారు. సాయంత్రం పిట్లంనుంచి కాలినడకన సొంత గ్రామం మంగళూరు వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తివారితో మాటలు కలిపి తన బైక్ పై వారి ఊరిలో దింపివేస్తానని నమ్మించాడు. అతడిని నమ్మి బైక్ ఎక్కిన వారికి మార్గం మధ్యలో మద్యం తాగించి వారు మత్తులో ఉండగా లచ్చవ్వ మెడలోని బంగారు గుండ్లు, చెవికి ఉన్న నాగుపడిగను లాక్కుని పరారీ అయ్యారు. బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలోని మండపం వద్ద గల క్రీడా మైదానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం లైన్స్ క్లబ్ ఆఫ్ మోర్తాడ్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇట్టి ముగ్గుల పోటీలో 14 మంది మహిళలు పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. మాజీ సర్పంచ్ ధరణి ఆనంద్, క్లబ్ సభ్యుల చేతుల మీదుగా గెలుపొందిన ముగ్గురు విజేతలకు నగదు తో పాటు మెమొంటోలను అందజేశారు. విజేతలను ఎంపిక చేయడంలో భోగ ధరణి ఆనంద్, జ్యోతిబాయి లు ముఖ్యపాత్ర పోషించారు. విజేతలను క్లబ్ సభ్యులు శాలువలతో సత్కరించారు. మిగతా వారికి ప్రోత్సాహక బహుమతి కింద మెమొంటోలను అందజేశారు. కార్యక్రమం అనంతరం క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మొదటిసారి మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొని ఉత్సాహంగా వారి ప్రతిభను కనబరిచినందుకు క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ధరణి ఆనంద్ మాట్లాడుతూ క్లబ్ ఏర్పాటు అయినప్పటి నుండి మండలం పరిధిలోని పలు గ్రామాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననాలు పొందిన లైన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. సేవ కార్యక్రమాలే కాకుండా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళలను ప్రోత్సహించడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధ్యక్షులు పబ్బ సంజీవ్, క్లబ్ కోశాధికారి సామ శ్రీనివాస్ తో పాటు క్లబ్ సభ్యులు కడపటి రాజేశ్వర్, ఎలాల రాజ్ పాల్, కుదురుపాక ప్రవీణ్, వాంకరి శ్రీనివాస్, నిమ్మ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల పార్టీ ప్రమాద భీమా (ఇన్సూరెన్స్) చెక్కును

# అందజేసిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్పల్లి మండలం బషీరాబాద్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళ కార్యకర్త ఆకుల లావణ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల విలువగల చెక్కును సోమవారం వారి కుటుంబ సభ్యులు అయినా భర్త ఆకుల లింగన్న చేతికి బాల్కొండ నియోజకవర్గంలో పార్టీ కార్యాలయంలో అందజేసిన మాజి మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్రెడ్డి.పార్టీ సభ్యత్వం కలిగిన బిఆర్ ఎస్ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే బి ఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,పార్టీ అధ్యక్షులు కేసీఆర్పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండటానికి ప్రమాద భీమా సౌకర్యం కల్పించారన్నారు. రాష్ట్రం లో 60 లక్షల పైచిలుకు మంది బిఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్నారని,బలమైన కార్యకర్తలు గల పార్టీ బిఆరెస్ పార్టీ అని అన్నారు.భీమా కోసం దాదాపు పదకొండు కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు కార్యకర్తల కోసం చెల్లిస్తున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని తెలపడం జరిగింది.బాల్కొండ నియోజకవర్గం లో సుమారు యాభై వేల మంది కార్యకర్తలు సభ్యత్వం కలిగి ఉన్నారు.ఇప్పటికీ నియోజకవర్గంలో 52 మంది కార్యకర్తలకు రెండు లక్షల చొప్పున పార్టీ ప్రమాద భీమా చెక్కులు వారి కుటుంబాలకు అందజేయటం జరిగింది.కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల చెక్కు తో ఆర్థికంగా కొంత ఊరట కలుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ విద్యాసాయి స్కూల్ గంగారెడ్డి,మహేష్,బాశెట్టి గంగాధర్,ప్రశాంత్,నాయిక దేవేందర్,తిరుపతి పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తం అవసరమని తెలియజేయగానే వెంటనే స్పందించి తన జన్మదినం సందర్భంగా ఐవిఎఫ్ సభ్యులు కాపర్తి నాగరాజు తలసేమియా సికిల్ సెల్ సొసైటీలో సోమవారం రక్తదానం చేశారని, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులు తెలంగాణ రాష్ట్రంలో 20,000 మంది పైగా ఉన్నారని, ప్రతి చిన్నారికి 20 రోజులకు ఒక యూనిట్ రక్తం జీవితాంతం అవసరం ఉంటుందని, అలాంటి చిన్నారుల కోసం రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన కాపర్తి నాగరాజుకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలిపారు. తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల తలసేమియా వ్యాధి చిన్నారి ప్రాణాలను 20 రోజులపాటు కాపాడవచ్చు అన్నారు.

# హైకోర్టు ఆదేశించిన కథలని అధికార యంత్రాంగం....

## - కిసాన్ షాపింగ్ మాల్ వ్యవహారం పై చర్యలకు అధికారులు ఎందుకు వెనుకంజ..........?

**సూర్య కామారెడ్డి,క్రైమ్**

తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఉత్తర్వులను కామారెడ్డి మున్సిపల్ అధికారులు ఖతార్ చేయడం లేదు. హైకోర్టు స్పందించిన అధికారులు చర్యలకు ఉపక్రమించడంలో వెనుకంజ వేస్తున్నారు. కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తాలోని వెలసిన కిసాన్ క్లాత్ షాపింగ్ మాల్ అక్రమ నిర్మాణం పై 2019లో అప్పటి కామారెడ్డి అసిస్టెంట్ కలెక్టర్ తేజస్ నందలాల్ మున్సిపల్ అనుమతి లేకుండా అక్రమంగా నిర్మించిన సేల్లార్ రెండు పై అంతస్తులను ఖాళీ చేసి తాళం వేయాలని హైకోర్టు ఉత్తర్వులను 29 1 202 నాలుగున కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసినప్పటికీ మునిసిపల్ అధికారులు అమలు చేయడం లేదని పట్టణానికి చెందిన సీనియర్ మాజీ జర్నలిస్ట్ జిల్లా కలెక్టర్ కు హైకోర్టు ఉత్తర్వులను జతచేస్తూ ఫిర్యాదు చేయడం జరిగింది. ఆర్ఓ సినెంబర్+1/413/mck/2019 తేదీ 29 1 2024 ప్రకారం హైకోర్టు ఉత్తర్వులు 1Ano.1/2019inwpno.15689/2019 అనుసరించి కిసాన్ ఫ్యాషన్ షాపింగ్ మాల్




మేనేజర్ పై వినాయక సాయి కన్స్ట్రక్షన్ అండ్ డెవలపర్ పై నోటీసు జారీ చేసినప్పటికీ అందులో పొందు పరి చిన ఏడు రోజుల్లో ఖాళీ చేయించాలని మున్సిప ల్ అధికారులకు హైకోర్టు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసినప్పటికీ మునిసిపల్ అధికారులు అమ లు చేయ లేదు. దీంతో కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తక్షణమే తొలగించాలని తగిన చర్యలు తీసుకోవాలని లేనిచో అధికారుల పై కోర్టుదిక్కర నేరం కింద హైకోర్టును ఆశ్రయించడం జరుగుతుందని ఫిర్యాదుదారుడు పేర్కొనడంతో తూతూ మంత్రం గా సిల్ వేసి చేతులు దులుపుకున్నారు. కానీ యధావిధిగా కిసాన్ షాపింగ్ యజమాన్యం అధికారులు వేసిన సిల్ తొలగించి వాడకంలోకి తీసుకున్నారు. ఈ విషయం పట్ల అధికార యంత్రాంగం వారికున్న అధికారాలను ఉపయోగించడంలో వెనుకంజ వేస్తున్నారు. కిసాన్ షాపింగ్ మాల్ యజమాన్యంతో కుమ్మక్కై అధికార యంత్రాంగం వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని పట్టణంలోని ప్రజలు మేధావులు ఆరోపిస్తున్నారు. సామాన్యుడి పట్ల ప్రదర్శించే చట్టాన్ని కిసాన్ షాపింగ్ మాల్ వారిపట్ల హైకోర్టు స్పందించిన స్థానిక అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో ఎందుకు విఫలం అవుతున్నారో తెలియాలని పలువురు విమర్శిస్తున్నారు. అధికారాలు ఉన్న వాటిని అమలు చేయకపోవడం దురదృష్టకరమని ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారుల బాధ్యత లను తెలియజేస్తూ ఎన్ని ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ కిసాన్ షాపింగ్ మాల్ సందర్శించి సీల్ తొలగించిన దానిపై చర్యలు చేపట్టాలని షాపింగ్ మాల్ సీసీ ఫుటేజ్ ల ను సేకరించి వాటి ఆధారాలతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీ విజేతలకు కప్ అందజేసిన ఎస్.ఐ.

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామంలో శని, ఆదివారాల్లో నిర్వహించిన కర్నాల రఘునాథ్ స్మారక రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు రాజంపేట ఎస్సై పుష్పరాజ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్‌కు చేరుకున్న క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన మాట్లాడుతూ, ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు అభినందనలు తెలుపుతూ, పోటీలు ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించిన నిర్వాహకులను ప్రశంసించారు. ఈ టోర్నమెంట్‌లో 36 టీములు పాల్గొన్నాయి. ఫైనల్‌లో గెలుపొందిన అదిలాబాద్ సెవెన్ స్టార్ జట్టుకు రూ. 15,000 నగదు మరియు ట్రోఫీని, రెండో స్థానంలో నిలిచిన కామారెడ్డి పోలీస్ జట్టుకు రూ. 10,000 నగదు కప్పును ఎస్సై పుష్పరాజ్ అందజేశారు.

## యశోబుద్ధ ఫౌండేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా (తెలంగాణ) క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కమ్మర్ పల్లి**



లికమ్మర్పల్లి మండల కేంద్రంలో మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున యశోబుద్ధ ఫౌండేషన్ బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (తెలంగాణ) క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్ మాట్లాడుతూ భారత దేశ ప్రజలు తథాగదా బుద్ధుడి మరియు మహనీయుల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ,మహాత్మా జ్యోతిరావుఫూలే ఆలోచన విధానంలో వారి అడుగు జడల్లో జీవన శైలి కొనసాగించాలని యశోబుద్ధ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ ఫౌండేషన్ వారి యొక్క సంకల్పం చాలా గొప్పది,వారు ఆశించిన విదంగా మహనీయుల ఆశయాలకు ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటూ ముందుకు కొనసాగుతామని అంబెద్కర్ యువజన సంఘం సభ్యులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య యశో బుద్ధ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ వ్యవస్థాపక సభ్యులు రవీందర్ రత్నం ,శంకర్ మరియు అంబేద్కర్ మండల యువజన సంఘం కన్వీనర్ నిమ్మ ప్రసాద్,లెక్చరర్ సాయన్న,క్రియాశీల కార్యదర్శి గుర్రం నరేష్ కార్యదర్శి నరేందర్, సన్నీ, ఉప సర్పంచ్ గంగారం,శైలేందర్,వినయ్ ,రాకేష్ ,ఆంజనేయులు,శ్రీధర్,అశోక్ మరియు వివిధ గ్రామాల అంబేద్కర్ యూత్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది...

## సేవలాల్ మందిరానికి లక్ష రూపాయలు విరాళం

**సూర్య, లింగంపేట్**



సేవలాల్ మందిరానికి లక్ష రూపాయల విరాళం సోమవారం లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన హైకోర్టు అడ్వకేట్ మోహిన్ ఖాద్రి అందజేశారు. లింగంపేట్ మండలంలోని నల్లమడుగు పెద్ద తండాలో సేవలాల్ మందిరం నిర్మాణం కోసం తాండవాసులు అడ్వకేట్ ను విరాళం అడుగగా అడిగిన వెంటనే లక్ష రూపాయలు చెక్కును అందజేశారని గ్రామ మాజి సర్పంచ్ రవీందర్ నాయక్ తెలిపారు. వీరి వెంట తాండ నాయకులు ఈశ్వర్,మోతిలాల్,మాన్సింగ్, డాక్య,నర్సింగ్, చందర్,గోపాల్, ఉన్నారు.

## ఆరోపణల్లో నిజం లేదు

**సూర్య, భీమ్‌గల్:**

భీమ్‌గల్ మండలం చేంగల్ గ్రామానికి చెందిన తక్కురి నీకేష్ సెల్ఫీ వీడియో ద్వారా పోలీసులపై తప్పుడు ప్రచారం చేయడం జరిగిందని ఎస్సై మహేష్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన జారి చేశారు. అతను సెల్ఫీ వీడియో ద్వారా చేసిన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదన్నారు. అతని భార్య తక్కురి రజిని ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు లో భాగంగానే పోలీసుస్టేషన్ కు రావాలని పిలవడం జరిగిందని, కాని అతను స్టేషన్ కు రాకుండా తప్పించుకు తిరుగుతున్నట్టు ఎస్సై చెప్పారు. తప్పించుకు తిరుగుతున్న అతను పోలీసులపై సెల్ఫీ వీడియో ద్వారా తప్పుడు ప్రచారం చేయడం చేస్తున్నట్టు తెలిపారు. పోలీసులు చట్ట ప్రకారం ముందుకు వెళుతున్నట్టు చెప్పారు. తాము ఎవరి ప్రమేయం గాని, ఒత్తిడితో గాని పనిచేయడం లేదన్నారు. తక్కురి నీకేష్ చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని, బాధితురాలి పిర్యాదు మేరకు న్యాయపరమైన చర్యలు తీసుకుని బాధితురాలికి న్యాయం చేయడం జరుగుతున్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా కాచిగూడ అభినందన గ్రాండ్ హోటల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాముని సుదర్శన్, జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. అలాగే తెలంగాణ రాష్ట్ర బిసి అధ్యాపకుల సంఘం యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి మామిడి విటల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పరశురాములు, బీసీ సంఘం కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ తుమ్మ మచ్చేందర్, కామారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు కళ మహేందర్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ సిరిగాద రాజేందర్, జిల్లా కార్యదర్శి బోగ సూర్య మల్లేష్, ఉపాధ్యక్షులు వాసరవేణి పరశురాములు కార్యవర్గ సభ్యులు శేఖర్ సంతోష్ నరసింహస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి అమరణ నిరాహార దీక్ష

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా సదశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామం మాస్టర్ ప్లాన్ లో భాగంగా వ్యవసాయ భూముల నుండి ఇండస్ట్రియల్, గ్రీన్ జోన్లను ఎత్తవెయాలి అని అన్నారు . ప్రభుత్వాలు మారిన మారని రైతుల బ్రతుకులని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు చెప్పాకుండా ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ జోన్లను తక్షణమే ఆయన డిమాండ్ చేశారు. జీవో నుండి వ్యవసాయ భూముల్లో ఉన్న సర్వే నంబర్లను తక్షణమే తొలగించాలని అన్నారు. జీవోలు సర్వే నెంబరు ఎత్తే వేసేవరకు అమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ దీక్షకు పలువురు జర్నలిస్టుల తో పాటు వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. పండగ పూట అమర నిరాహార దీక్ష చేయడం గమనార్హం.

## రోడ్ భద్రత కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

**సూర్య ఇందూర్**




నిజామాబాద్ బోధన్ బస్టాండు వద్ద సోమవారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, SI చంద్రమోహన్, రహమతుల్లా మరియు సిబ్బంది ట్రాఫిక్ నియమాల పైన ఆటో డ్రైవర్లు కి అవగాహన కల్పించడం జరిగినది ఇట్టి కార్యక్రమములో అదనపు ప్యాసింజర్స్ ని కూర్చొనివ్వద్దని , డ్రైవర్స్ కి ఇరువైపుల అదనపు సీట్స్ పైన ప్రయాణీకు లను అనుమతించవద్దని , ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, డ్రైవర్స్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని, వూఫర్ బాక్స్ ఆటోలలో ఉంచి సౌండ్ పొల్యూషన్ కలిగించవద్దని పలుసూచనలు చేసినారు, తదుపరి 20 ఆటోలలో డ్రైవర్కి ఇరువైపుల అదనపు సీట్లు తొలగించి మరియొక్కసారి ప్యాసింజర్స్ నీ డ్రైవర్ ప్రక్కన అనుమతించరాదని హెచ్చరించారు, లేని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపినారు.

## అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి..

### అంతక్రియలో పాల్గొన్న ఏసిపి రాజా వెంకట్ రెడ్డి.

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నటువంటి హెడ్ కానిస్టేబుల్ 13 12 బి కిషన్ గారు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఏజీ ఆసుపత్రిలో 18 డిసెంబర్ నాడు అడ్మిట్ అవ్వగా ఆదివారం రోజు స్వర్గస్తులైనారు. వారి అంత్యక్రియలు సోమవారం వారి ఇంటి వద్ద గంగస్థాన్ ఫేస్ టు లో జరిగినవి. అంత్యక్రియలలో టౌన్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి డిచ్పల్లి సిఐ మల్లేశం, ఇందల్వాయి ఇంచార్జ్ చేస్తాయి ఎం సత్యం పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు ఎండి షకిల్ పాషా, మరియు ఇందల్వాయి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. టౌన్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి చేతుల మీద అంతరిక్రియల ఖర్చుల నిమిత్తము రూపాయలు 30000 అందజేయడం జరిగింది.

## దుకాణంలో మంజా విక్రయించిన వ్యక్తి పై కేసు నమోదు

**సూర్య,కమ్మర్పల్లి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రానికి చెందిన యాదగిరి అనే వ్యక్తి తన సొంత దుకాణంలో తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి పండగ గాలిపటం ఎగిరివేయడానికి ఏదైతే చైనా మాంజా నిషేధించిన విషయం అందరికీ తెలిసింది, కానీ అదేం పట్టించుకోకుండా తన దుకాణంలో దొంగతనంలో చైనా మాంజా విక్రయించడాని విషయం తెలుసుకున్న పోలీసులు అతని పై కేసు నమోదు చేయడం జరిగింది. ఇకనుండి కూడా ఎవరైనా అమ్మితే పోలీసులకు సమాచారం తెలియజేయాలని విక్రయించిన వారి పైన కఠినంగా కచ్చితంగా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి తెలపడం జరిగింది.

## ఎలక్ట్రికల్ హార్డ్వేర్ దుకాణాన్ని ప్రారంభించిన హైకోర్టు న్యాయవాది

**సూర్య,లింగంపే**



లింగంపేట్ మండల కేంద్రంలో రాయాల్ ఇంజనీరింగ్ ఎల్క్ట్రికల్ హార్డ్వేర్ నూతన దుకాణాన్ని సోమవారం హైకోర్టు సీనియర్ న్యాయవాది మహమ్మద్ మోహిన్ ఖాద్రి ప్రారంభించారు. మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ కయ్యూమ్ నూతన దుకాణం పెట్టుకోవడంతో అట్టి దుకాణాన్ని లాయర్ మోహిన్ ఖాద్రి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, గ్రామస్తులు, యువకులు,మైనార్టీ యువకులు, సన్నిహితులు, తదితరులు పాల్గొన్నారు.